క్లుప్తంగా

బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు



వినాయక మండపాల వద్ద తనిఖీలు చేస్తున్న బాంబ్ స్క్వాడ్

రాజాపేట : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మంగళవారం బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది. ఎస్‌ఐ ఉపేందర్ ఆధ్వర్యంలో రఘునాథపురం, రాజాపేట, బొందుగుల తదితర గ్రామాల్లో తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ యాదయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత భారత నిర్మాణానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న పాశం భాస్కర్

భువనగిరి : వికసిత భారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కోరారు. మంగళవారం భువనగిరిలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పదాధికారులు, అసెంబ్లీ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. సభ్యత్వ ప్రముఖ్ వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా ప్రముఖ్ రాచకొండ కృష్ణ, వివిధ మోర్చాల ప్రముఖ్ విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా సభ్యత్వ కమిటీ సభ్యులు రంగారెడ్డి, కాటూరి అచ్చయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ,జిల్లా కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా, అశోక్, నాయకులు కిషన్ నాయక్, మాధురి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

భువనగిరిటౌన్ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని భువనగిరి సీడీపీఓ శైలజ అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా పట్టణంలో అర్బన్ -1 సెక్టార్ పరిధిలోని అర్బన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మ, నిర్మల, హెల్త్ సూపర్వైజర్ సునంద, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

సదరం క్యాంపు సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సదరం క్యాంపులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధరణికోట నర్సింహ మాట్లాడుతూ సదరం క్యాంపు కోసం స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి సమాచారం రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వినికిడి సమస్యలు ఉన్న వారికి ప్రైవేటు ఆస్పత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్లను అనుమతించరాదని, కేవలం కోఠి, మరియు బోయిన్ పల్లి ఆసుపత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్లను మాత్రమే అనుమతించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్కే షబ్బీర్ అలీ, జిల్లా జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, అనంతుల ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

మోత్కూరు : ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వరి, పత్తి, కంది, ఇతర పంటలకు సోకే చీడ, పీడలు, తెగుళ్ల నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్య పద్ధతుల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామ క్లస్టర్ వేదికలో మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్సుకు జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ హాజరై మాట్లాడారు. రుణమాఫీ కాని, రేషన్ కార్డు లేని కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ పద్మావతి, వ్యవసాయ అధికారి వర్ధమాన్ కీర్తి, ఏఈవోలు ముప్పిడి అశోక్, తుంగ గోపినాథ్, అంబటి వేణు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

రామన్నపేట : పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సిరిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బొడ్డుపల్లి సాయి మృతి చెందాడు. ఆయనకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును మంగళవారం మృతుని తండ్రి నర్సింహకు అందజేశారు. కార్యక్రమంలో పోచబోయిన మల్లేశం, కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



యాదగిరిగుట్ట : చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆలేరులో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సీపీఎం నాయకులు



చౌటుప్పల్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట : చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కక్కిరేణి గ్రామస్తులు

యాదగిరిగుట్ట: పట్టణంలో రజక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బందారపు భిక్షపతిగౌడ్, బుగ్గ శ్రీశైలం, కాటబత్తిని ఆంజనేయులు, బొజ్జ సాంబేష్, వీరేష్, గ్యాదపాక క్రాంతి, యాకూబ్, గుండు నర్సింహ, వంగపల్లి అరుణ్, బూడిద భాస్కర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నమిలె రాంచందర్, నమిలె పాండు, స్వామి, జైపాల్, సంజీవ, బాలస్వామి, సాగర్, వెంకటేష్, సిద్దులు, గజరాజు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని హైస్కూల్ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు గంజి రాములు, చెరుకు ఉప్పలయ్య, బందారు స్వామి, బోనాల మల్లయ్య, బోడ దేవస్వామి, లింగాల సతీష్, ఎర్రబెల్లి స్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడురు కృష్ణారెడ్డి, లక్ష్మయ్య, యాదగిరి, భిక్షపతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, రజక సంఘం జిల్లా సభ్యుడు బాతరాజు యాదగిరి, మండల ప్రధానకార్యదర్శి శామకూర యాదయ్య, మాధవరెడ్డి, మలిగె నర్సింహ, జంగయ్య, కృష్ణ, బాలకృష్ణ, వెంకటయ్య, పాలమాకుల నర్సింగ్, శేఖర్, సతీష్, శివకుమార్, ధనుంజయ్య, ముత్యాలు, మహేష్, పక్కీర్, పెద్దలింగయ్య, అశోక్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు ఎలిమినేటి సత్యనారాయణ, సాయిని యాదగిరి, మైసొల్ల మచ్చగిరి, వడ్డెబోయిన వెంకటేశం, కందుల నరేష్,ఎర్ర మహేష్, బూడిద భాస్కర్, ప్రవీణ్, బాలరాజు ,వెంకటేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో రజకసంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేముల సైదులు, లింగయ్య, రమేష్, గుండు రమేష్, వెంకన్న, నర్సింహ, శివయ్య, బాసాని నర్సింహ, మహేష్, సత్తయ్య, యాదయ్య, విష్ణు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ఆధ్వర్యంలో వేర్వేరుగా మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం , కౌన్సిలర్లు జూకంటి శ్రీకాంత్, జూకంటి శంకర్, జల్లి నర్సింహులు, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎగ్గిడి శ్రీశైలం, ఎజాజ్, లోకేష్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు సట్లు తిరుమలేష్, సిద్దులు, వేణు, ఆంజనేయులు, కుమార్, కనకయ్య, కనకరాజు, రవీందర్, శేషాద్రి,కిరణ్, నవీన్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో సీపీఐ, రజక సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, రజక సంఘం అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీరాములు, యాదయ్య, ఆలేటి బాలరాజు, నాగరాజు, జంగవెల్లి జహంగీర్, రాజశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంతో పాటు మరిపడిగ, పెద్దపడిశాల, గ్రామాల్లో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగారం సునీత, పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పలయ్య, మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, దశరథ గుప్తా, నాగరాజు, వెంకటేశ్వర్లు, షర్ఫోద్దీన్, ప్రకాష్, శేఖర్, ఆంజనేయులు, ఉపేందర్, బ్రహ్మచారి, భాస్కర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, భూపాల్, శ్రీకాంత్, భరత్, లింగం, బాలకృష్ణ, మహేష్, అనిల్, సత్యనారయణ, పాండు, లింగయ్య, రాములు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్షుడు ఎలిమినేటి మురళీ కృష్ణ, మాజీ సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్, నల్ల చంద్రస్వామి, బుచ్చయ్య, సత్యనారాయణ, అంబోజు శ్రీనువాస్, పైళ్ల ప్రశాంత్, ఎలందర్, నాగేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల వెంకటేశం, ఏపూరి సతీష్, శ్రీనివాస్, నర్సింహ, కృష్ణ, శంకరయ్య, ఆంజనేయులు, అంజయ్య, యాదయ్య, శివయ్య, జంగయ్య, రాజు, వెంకయ్య పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

మోత్కూరు : బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలని లేదంటే అధికార పార్టీ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ హెచ్చరించారు. బునాదిగాని కాల్వ పూర్తి చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ మంగళవారం మోత్కూరు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా పోతాయిగడ్డ ప్రాంతం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకుల అసమర్థతతోనే బునాదిగాని కాల్వ పనులు పూర్తి కాలేదని విమర్శించారు. దమ్ముంటే ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి అఖిలపక్ష నాయకులను, రైతులను ఆహ్వానించాలని సవాల్ చేశారు. బస్వాపూర్ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మోటకొండూర్, ఆత్మకూరు (ఎం), మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బుర్రు అనిల్, వనం ఉపేందర్, రాములమ్మ, వెంకటనర్సు, పైళ్ల యాదిరెడ్డి, సిరిపంగి స్వామి, నర్సింహ, రాజు, లావూడియా రాజు, రాజయ్య, అంజయ్య, రాములు, సామ శ్రీనివాస్‌రెడ్డి, చంద్రారెడ్డి , నర్సింహ పాల్గొన్నారు.



మోత్కూరు : మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

మూసీ జలాలతో రోగాలే అధికం

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం), వలిగొండ, రామన్నపేట, పోచంపల్లి ప్రాంతాలకు సాగునీరుగా వస్తున్న మూసీ జలాలతో రోగాలే అధికంగా వస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. అసంపూర్తిగా ఉన్న బునాదిగానికాల్వ పూర్తి చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రం నుంచి తలపెట్టిన బైక్ ర్యాలీ మంగళవారం పుల్లాయిగూడెం, కూరెల్ల, పల్లెర్ల గ్రామాల మీదుగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చేరుకుంది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మారం వరకు కాల్వ పూర్తి కావాలంటే రూ. 250 కోట్లు అవసరం ఉంటాయన్నారు. అనంతరం తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, పాండు, యాదగిరి, వేముల భిక్షం, గోవర్ధన్, యాదిరెడ్డి, మల్లేశం, తుమ్మల సత్యనారాయణ, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

భువనగిరి : ఈ నెల 16న భువనగిరిలోని పెద్ద చెరువులో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, భువనగిరి ఉత్సవ సమితి సభ్యులు పరిశీలించారు. పట్టణంలో రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చడంతో పాటు శోభయాత్ర సందర్భంగా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం, సలహదారులు దేవరకొండ నర్సింహచారి, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి పలువురు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గణేష్ నిమజ్జన నిర్వహించనున్న పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎస్‌ఐ డి.నాగరాజు మంగళవారం పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిమజ్జనం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం స్థలంలో తగిన విద్యుత్ సౌకర్యం, విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడానికి క్రేన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.



భువనగిరి : పెద్ద చెరువును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు

చౌటుప్పల్ రూరల్: వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దండు మల్కాపురం,పెద్దకొండూర్ గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్,ఎస్సై యాదగిరి,పంచాయతీ కార్యదర్శి రమాదేవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

బీబీనగర్: మండలంలోని గూడూరు ,బీబీనగర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల హాజరు పట్టికలో అవకతవకలు ఉండరాదని విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పోషణ మాసోత్సవ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలని సూచించారు. ఆమె వెంట సీడీపీఓ శైలజ, సూపర్‌వైజర్లు ఉన్నారు.

భువనగిరి రూరల్ : భువనగిరి ప్రాజెక్టు పరిధిలో ఉన్న బొల్లెపల్లి సెక్టార్‌లోని అనంతారం అంగన్‌వాడీ కేంద్రం-1,2లను జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . అంగన్వాడి కేంద్రానికి సప్లై చేసిన ఆహార పదార్థాలు పాలు, గ్రుడ్లు, పప్పు, బాలమృతం మొదలైనవి నాణ్యమైనవని చెక్ చేసుకున్న తర్వాత బయోమెట్రిక్ వేసి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ శైలజ, సింగిరెడ్డి వసంత, సరిత పాల్గొన్నారు.



బీబీనగర్ : గూడూరులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కృష్ణవేణి

అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎం.శ్రీనివాస్

ఆలేరురూరల్ : అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, పంజాల మురళి, కల్లెపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



కంప్యూటర్లు బహూకరిస్తున్న దాతలు

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు, పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పద్మశ్రీ పురస్కార గ్రహిత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. మంగళవారం వెల్లంకి ఉన్నత పాఠశాలకు తాజా మాజీసర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి రెండు కంప్యూటర్లు, 1996-97 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రెండు కంప్యూటర్లు, లక్ష్మీహ్యాండ్లూమ్స్ అధినేత తూడి మురళీధర్ ఒక కంప్యూటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా కూరెళ్ల మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విజ్ఞానం అవసరమన్నారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి. సురేందర్‌రెడ్డి, దాత ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, పారిజాత, హేమలత, యాదగిరి, సీనారెడ్డి, నర్మద, ఉమామహేశ్వరి, జ్యోతి, స్వప్న వసంత తదితరులు పాల్గొన్నారు.

కచ్చితమైన కొలతలతో రోడ్డు విస్తరణ చేపట్టాలని వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో కచ్చితమైన కొలతలతో రోడ్డు విస్తరణ చేయాలని.. డివైడర్ నుంచి 40 ఫీట్లు ఉండేలా రోడ్డు విస్తరణ ఉండేలా చూడాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సోమయ్య, రాములు, శ్రీను, బీసు మధు, మల్లేష్, కె.యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను మోసం చేసిన కాంగ్రెస్

ఆలేరురూరల్ : ముదిరాజ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వ మోసం చేసిందని ముదిరాజుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో ముదిరాజులకు అవకాశం కల్పించకపోవడం బాధకరమన్నారు కార్యక్రమంలో బాలయ్య, ఆంజనేయులు, శాగంటి కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బొందుగుల్ల సురేష్‌రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్‌గా ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో రజక సంఘం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జూపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా తునికి మహేష్, ప్రధాన కార్యదర్శి గా భరత్‌ను ఎన్నుకున్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో బీరప్పమల్లన్న కురుమ కమిటీని మంగళవారం ఆ సంఘం మాజీ అధ్యక్షుడు బండి యాదగిరి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నోముల ఉంపేదర్, ఉపాధ్యక్షుడిగా నాగులపల్లి లక్ష్మణ్, కార్యదర్శిగా బండి కొమురయ్య, సహాయ కార్యదర్శిగా ఆసర్ల బలరాముల, కోశాధికారిగా తుప్పతి మధు, కోశాధికారిగా కంచర్ల చిన్న నర్సయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సంక్షిప్త సమాచారం

కళాకారులకు డప్పుల పంపిణీ

రాజాపేట : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన డప్పు కళాకారులకు మంగళవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ డప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాచపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, రాజనర్సు, ఉపేందర్, బాబు, కనకయ్య, ఆంజనేయులు, గణేష్, మధు, జహంగీర్, కిరణ్ పాల్గొన్నారు.

మైక్ సెట్ బహూకరణ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో మిత్ర యూత్ అసోసియేషన్‌కు మంగళవారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం రూ.39 వేల విలువైన మైక్ సెట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్య, మల్లారెడ్డి, నర్సయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, పాండయ్య, చంద్రయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

చింతల సేవలు చిరస్మరణీయం

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర డైరెక్టర్, ఫార్మాసిస్టు చింతల సత్యనారాయణరెడ్డి పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని బుజిలాపురం మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్య అన్నారు. చింతల సత్యనారాయణరెడ్డి జయంతిని మంగళవారం బుజిలాపురం గ్రామంలో చింతల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి సతీమణి చింతల అరుణ, మలిపెద్ది మల్లారెడ్డి, చింతల కృష్ణారెడ్డి, మొగుళ్ల నర్సిరెడ్డి, మదూరి యాదిరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

చందుపట్ల రామ్‌గోపాల్ రావు జయంతి

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో మాజీ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు చందుపట్ల రామ్ గోపాల్ రావు దేశముఖ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, రాజేశ్వర్ రావు, రాంమోహన్ రావు, సుజిత్ రావు, ఎ జమ్ముల రమేష్, కంకల కిష్టయ్య పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

మోత్కూరు : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని వైజే ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బేటీ బచావో, బేటీ పడావో పై మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు, గుండాల మండలాల గ్రామీణ వైద్యులకు వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. భ్రూణ హత్యలకు పాల్పడకుండా ఆడ పిల్లలను రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో మోత్కూరు సీడీపీఓ జోత్స్న, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నీట్ పీజీ సెట్‌లో 123వ ర్యాంక్



సచిన్‌సాయి నాయక్

చౌటుప్పల్ : నీట్ పీజీసెట్ -2024 ఫలితాల్లో చౌటుప్పల్‌కు చెందిన డాక్టర్ గుగులోతు సచిన్‌సాయినాయక్ జాతీయ స్థాయిలో ఎస్టీ విభాగంలో 123వ ర్యాంకు సాధించాడు. సచిన్‌సాయి ప్రాథమిక విద్యాభ్యాసం చౌటుప్పల్, ఎంబీబీఎస్ హైదరాబాద్‌లోని పఠాన్‌చెరువు మహేశ్వరి మెడికల్ కళాశాలలో పూర్తి చేశాడు. కోచింగ్ లేకుండానే ఇంటి వద్ద నుంచి పరీక్షలు రాసి జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించిన సచిన్‌సాయిని పలువురు అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన

వలిగొండ : మండలంలోని ఆటో, లారీ, ద్విచక్ర వాహనదారులకు మంగళవారం ఎస్సై యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తూ రోడ్లపై వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం

మండల ఎస్‌ఐ యుగంధర్ గౌడ్‌ను మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, సాయిని యాదగిరి, పెరమండ్ల యాదగిరి, పల్లెర్ల రామచంద్రం పాల్గొన్నారు.

పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగా ఉండాలి

భువనగిరిటౌన్: పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి అన్నారు. పిల్లల దత్తతపై మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పిల్లలు లేని దంపతులు చట్టపరమైన ప్రక్రియ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవాలన్నారు. పాప లేక బాబును దత్తత తీసుకునే రోజున రూ.40 వేలు డీడీను సంబంధిత ఏజెన్సీలకు చెల్లించాలన్నారు. సెక్షన్-80 ప్రకారం ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా ఈ చట్టంలో చెప్పిన పద్ధతులను అనుసరించకుండా ఏ అనాథ లేక విడిచిపెట్టిన లేదా అప్పగించిన పిల్లలను దత్తత పొందిన, దత్తత ఇచ్చిన సదరు వ్యక్తికి, ఆ సంస్థకు మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మీరామాత్రి, ఐసీపీఎస్ సైదులు,సీడబ్ల్యూసీ సభ్యులు మల్లేశం, ఇస్తారి, రుద్రము, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ మొక్క లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని 3, 4, 9, 11 వార్డుల లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు లెంకల సుజాత, మల్లమ్మ, విజయ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

భువనగిరి క్రైం: పట్టణంలోని ఏఆర్ గార్డెన్స్‌లో మంగళవారం 105 మంది రౌడీషీటర్లకు ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడొవద్దని, సత్ప్రవర్తన కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వైబీజడ్ లక్ష్మీనారాయణ, నర్సింహారెడ్డి, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్లు, పట్టణ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ : చేనేత కార్మికులకు సంబంధించిన రూ. 30 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చేనేత కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాస్, సాయిని యాదగిరి, కంకల కృష్ణయ్య, కొండూరు భాస్కర్, గంజి నారాయణ, జెల్ల నందయ్య, ఆటిపాముల కుమార్, గంజి బాలనరసింహ, మిర్యాల వెంకటేశం, జెల్ల నరహరి, ఐటి పాముల మీనయ్య, దొంత శ్యాం సుందర్, పారిపెల్లి నరసింహ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య అన్నారు. మంగళవారం మోత్కూరులో నిర్వహించిన పద్మశాలీ సంఘం చేనేత కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలిలీ సంఘం, చేనేత కార్మిక సంఘం నాయకులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం భిక్షపతి, తాటి లక్ష్మణ్, కొక్కుల సత్యనారాయణ, మంచె గోవర్ధన్, వంగరి రాములు, జిల్లా రవీందర్, గంజి గోవర్ధన్, గంజి సోమయ్య, అంబదాస్, హరినాథ్, లక్ష్మీనర్సు, ఉప్పలయ్య పాల్గొన్నారు.